బస్తీల సమస్యల పరిష్కారానికి సత్వర కృషి..



అడిక్‌మెట్‌లో వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



స్టీఫెన్‌సన్, ముఠాగోపాల్, కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్



బాగ్‌అంబర్‌పేట్‌లో వార్డు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి



అంబర్‌పేటలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

దేశానికి మోడల్‌గా వార్డు పరిపాలనకు శ్రీకారం

ముషీరాబాద్: దేశానికే మోడల్‌గా ఉండేలా బీఆర్ఎస్ ప్రభుత్వం వార్డు పరిపాలనను శ్రీకారం చుట్టిందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి జవాబుదారీగా పనిచేయడానికి వార్డు కార్యాలయాలు దోహదపడతాయన్నారు. శుక్రవారం అడిక్‌మెట్‌లో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ సునీతాగౌడ్, డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బస్తీల్లో పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ తదితర సమస్యలు తలెత్తితే ప్రజలు వార్డు కార్యాలయాలకు వచ్చి ఫిర్యాదు చేస్తే పరిష్కరిస్తామన్నారు. అన్ని విభాగాల అధికారులకు వార్డు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని ప్రజలు నేరుగా వచ్చిన తమ బస్తీల సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను అధికారులు స్వీకరించి పరిష్కరించి తిరిగి సమాచారం అందిస్తారన్నారు.

- దేశంలో ఎక్కడాలేని విధంగా బస్తీ దవాఖనాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు ఉచితంగా మందులు అందిస్తామన్నారు. కేసీఆర్ కిట్ ద్వారా గర్భిణీలు, చిన్నారులకు పోషకాలు అందించే చక్కటి ప్రక్రియ కొనసాగుతుందన్నారు.
- బస్తీల్లో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.
- అడిక్‌మెట్ వార్డు కార్యాలయంలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని మొదటి అంతస్తును వినియోగించుకునేలా మెట్ల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ శ్రీనివాస్, ఎంఎంహెచ్‌వో మైత్రేయి, వార్డు ఇన్‌చార్జీ సంధ్య, బీఆర్ఎస్ యూత్ విభాగం నేత ముఠా జైసింహ, సీనియర్ నేత మనోహర్‌సింగ్ తదితరులున్నారు.

ముషీరాబాద్‌లో ..

ముషీరాబాద్: అడిక్‌మెట్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని అడిక్‌మెట్ ప్లేగ్రౌండ్‌లోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. ముషీరాబాద్ డివిజన్ వార్డు కార్యాలయాన్ని ముషీరాబాద్ వాలీబాల్ ప్లేగ్రౌండ్‌లో ఏర్పాటు చేయగా.. కవాడిగూడ డివిజన్ వార్డు కార్యాలయాన్ని తాళ్లబస్తీ కమ్యూనిటీహాల్, గాంధీనగర్ డివిజన్ వార్డు కార్యాలయం చిక్కడపల్లి మున్సిపల్ మార్కెట్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముషీరాబాద్ డివిజన్ కార్పొరేటర్ సుప్రియానవీన్‌గౌడ్, అడిక్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ సునీతాప్రకాష్‌గౌడ్, కవాడిగూడ డివిజన్ కార్పొరేటర్ రచనశ్రీ, గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్, ముఠా జైసింహ, ఎంఎన్ శ్రీనివాస్‌రావు, సీనియర్ బీఆర్ఎస్, బీజేపీ నాయకులు, జీహెచ్ఎంసీ సర్కిల్-15 డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ఏఎంసి సంధ్య, మైత్రి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పౌరసేవలు చేరువ చేయడమే లక్ష్యంగా..

చిక్కడపల్లి: పౌరసేవలు చేరువ చేయడమే లక్ష్యంగా వార్డు కార్యాలయాలు పనిచేస్తాయని నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యద్భుత వ్యవస్థ అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. శుక్రవారం గాంధీనగర్ డివిజన్‌లోని బాపునగర్ మున్సిపల్ మార్కెట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్, జీహెచ్ఎంసీ డీఎంసీ డాక్టర్ తిప్పర్తియాదయ్యతో కలిసి స్టీఫెన్‌సన్ లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. జీహెచ్ఎంసీ డీఈ గీత, వాటర్‌బోర్డు డీజీఎం కార్తీక్‌రెడ్డి, వార్డు కార్యాలయం పరిపాలన అధికారి ప్రవీణ్‌చంద్ర పాల్గొన్నారు.

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి..

అంబర్‌పేట: ప్రజా సమస్యల పరిష్కారానికి వార్డు కార్యాలయాలు వారధులుగా నిలుస్తాయని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారం అంబర్‌పేట డివిజన్‌లో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని స్థానిక కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డు కార్యాలయ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. వార్డు కార్యాలయ అధికారులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బాగ్‌అంబర్‌పేటలో...

బాగ్‌అంబర్‌పేట్ డివిజన్‌లోని రామకృష్ణనగర్ కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటు చేసిన వార్డు కార్యాలయాన్ని డివిజన్ కార్పొరేటర్ పద్మావెంకట్‌రెడ్డి ప్రారంభించారు. డివిజన్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యాలయం అందుబాటులో ఉంటుందన్నారు. బీజేపీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ వెంకట్‌రెడ్డి, అధికారులు టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సాయిబాబా, ఇతర అధికారులు, బీజేపీ నాయకులు చుక్కా జగన్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లేకుండా వార్డు కార్యాలయం ఎలా ప్రారంభిస్తారు..?

ఎమ్మెల్యే ముఠా గోపాల్ రాకముందే డివిజన్ కార్పొరేటర్ సుప్రియనవీన్‌గౌడ్, డీఎంసీ యాదయ్యతో కలిసి ప్రారంభించగా.. బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే రాకముందే కార్యాలయం ఎలా ప్రారంభిస్తారని జీహెచ్ఎంసీ డీఎంసీ యాదయ్యను ప్రశ్నించారు. ప్రొటోకాల్ పాటించాలని సూచించారు. డీఎంసీ బీఆర్ఎస్ నాయకులకు ఎదురు ప్రశ్న వేయడంతో స్వల్ప ఉద్రిక్తత, వివాదంగా మారింది. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే బీఆర్ఎస్ నాయకులకు సర్ది చెప్పారు. ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచించడంతో గొడవ సద్దుమనిగింది. నియోజకవర్గ బీజేపీ జాయింట్ కన్వీనర్ ఎం.నవీన్‌గౌడ్, ముషీరాబాద్ డివిజన్ బీఆర్ఎస్, అధ్యక్ష, కార్యదర్శులు నర్సింగ్‌ప్రసాద్, ఆకుల అరుణ్‌కుమార్, పార్టీ సీనియర్ నాయకులు శివముదిరాజ్, దీన్‌దయాల్‌రెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భక్తియార్, నాయకులు ప్రశాంత్, లక్ష్మణ్‌గౌడ్, బీజేవైఎం నగర కార్యదర్శి అనిల్‌కుమార్, డివిజన్ ఓబీసీ కార్యదర్శులు బద్రినారాయణ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మాసశివరాత్రికి విశేష అభిషేకం

నల్లకుంట: మాస శివరాత్రి సందర్భంగా న్యూనల్లకుంటలోని సీతారామాంజనేయ సరస్వతి దేవాలయం భక్తులతో పోటెత్తింది. ఉదయం పర్వతవర్ధిని రామలింగేశ్వరస్వామి ఆలయంలో అర్చకస్వాముల మంత్రోచ్ఛరణల మధ్య పంచామృతాలతో మహాశివుడికి విశేష అభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి వివిధ రకాల పూల మాలలు, బిల్వ పత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థ, ప్రసాద వితరణ చేశారు.

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అనిల్‌కుమార్ యాదవ్, సంగపాక వెంకట్

చిక్కడపల్లి: కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ప్రజాదరణ పెరుగుతుందని ఆ పార్టీ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం డివిజన్‌లోని అశోక్‌నగర్ చౌరస్తాలో నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ సంగపాక వెంకట్ ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరారు. కొత్తగా చేరిన వారిని అనిల్‌కుమార్‌యాదవ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న బీఆర్ఎస్‌ను ఓడించే శక్తి యువతకే ఉందన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ యూత్ క్విజ్ కాంపిటేషన్ ఎన్‌రోల్‌మెంట్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. రోహిత్, నితీష్, దినేష్, రణదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పెక్టర్‌కు టీజేఎస్ అభినందన

చిక్కడపల్లి: ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ జహంగీర్ యాదవ్‌ను తెలంగాణ జనసమితి ముషీరాబాద్ కన్వీనర్, అరుంధతినగర్ బస్తీ సంక్షేమ సంఘం మెరుగు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన కృషి అమోఘమని కొనియాడారు. గాంధీనగర్ టీజేఎస్ కన్వీనర్ గుండెల్లి రవీందర్‌యాదవ్, అజయ్‌గౌడ్, రాజు, సంపత్ పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న పీడీఎం రాష్ట్ర నాయకుడు అంజన్న

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పోడు భూములు సాగు చేసుకుని జీవిస్తున్న పేద ప్రజలకు వెంటనే హక్కు పత్రాలను మంజూరు చేయాలని పీడీఎం రాష్ట్ర నాయకులు అంజన్న కోరారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో దేశభక్తి ప్రజా తంత్ర ఉద్యమం (పీడీఎం) ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. ఈ సందర్భంగా అంజన్న మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది గిరిజనులు, గిరిజనేతర పేదలు పోడు భూములు సాగు చేసుకుంటున్నారన్నారు. వారికి హక్కులు కల్పించాలని ప్రభుత్వాన్ని అనేక సార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నా.. ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే సాగుదారులకు హక్కుపత్రాలు ఇవ్వాలని కోరారు. పౌర హక్కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి నారాయణరావు, సీనియర్ నాయకులు వెంకటేశ్వర్‌రావు, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, ఐఎఫ్‌టీయూ నాయకులు షేక్‌షావలి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

అంబర్‌పేట: మాజీ రాజ్యసభ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శుక్రవారం డీడీ కాలనీలోని ఆయన నివాసం వద్ద కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌పుస్తకాలను పంపిణీ చేశారు. పేదలకు అన్నదానం చేశారు. మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్‌గౌడ్, శంభుల శ్రీకాంత్‌గౌడ్, శంభుల ఉషాశ్రీ, సీహెచ్.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'మందకృష్ణ వైఖరిని మార్చుకోవాలి'

కాచిగూడ: రాష్ట్రంలో మార్పులు జరిగి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బట్టి విక్రమార్క సీఎం అవుతారని అందుకు ఆయనను ఓడించాలని హుజూర్‌నగర్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాట్లాడిన తీరు అత్యంత జుగుప్సాకరమైన విషయమని ఇప్పటికైనా ఆయన తన వైఖరిని మార్చుకోవాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పబ్బతి శ్రీకృష్ణ ఓ ప్రకటనలో విమర్శించారు. రాష్ట్ర అవిర్భావం అనంతరం అత్యధిక ప్రాధాన్యత కలిగిన పదవులు పొందిన మాదిగలపై మాలలూ ఏ రోజు కూడా విమర్శలు, అసహనం చూపలేదని పైగా వారిని అభినందించారన్నారు. మంద కృష్ణ నేటికి మాలలు రాజకీయంగా ఎదగకూడదన్నట్లు వ్యవహరిస్తున్న తీరు బాధాకరమన్నారు.

మదర్‌డెయిరీ పార్కులో బోర్‌వెల్



బోర్‌వెల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: బాగ్‌లింగంపల్లి ఎంఐజీ-2 పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మదర్ డెయిరీ పార్కులో బోర్‌వెల్‌ను ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు వెంకటకృష్ణారావు (బబ్లూ)తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముషీరాబాద్ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. ఎంఐజీ-2 కాలనీ ప్రజలు తాగు నీటి సమస్యను పార్కులో పరిష్కరించాలని కోరిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి నూతనంగా బోర్‌ను వేయించామన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. హౌజ్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ ఐయిలినేని కిషన్‌రావు, పార్కు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అప్పారావు, ప్రధాన కార్యదర్శి రత్నాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.శేషయ్య, శంకర్, ట్రెజరర్ జోసఫ్, బీఆర్ఎస్ నాయకులు మన్నె దామోదర్‌రెడ్డి, నాగభూషణం, సంతోష్, కూరగాయల శ్రీను, శంకర్‌రెడ్డి తదితరులున్నారు.


దివ్యాంగుల సామాజిక భద్రతకు దేశవ్యాప్త ఉద్యమం



సమావేశంలో మాట్లాడుతున్న అడవయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: దివ్యాంగుల సామాజిక భద్రత, పెన్షన్ పెంపు ప్రతి కుటుంబానికి అంత్యోదయ రేషన్‌కార్డులు, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని జూలై 10న నిర్వహించే ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎన్‌పీఆర్‌డీ అఖిల భారత ఉపాధ్యక్షులు ఎం.అడవయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సుందరయ్యవిజ్ఞానకేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ 20 నుంచి జూలై 9 వరకు దేశ వ్యాప్తంగా గ్రామాల్లో సభలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ముగింపుగా జూలై 10న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వేలాది మందితో మహాధర్నా నిర్వహిస్తామన్నారు. ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్, అబ్బాస్, ఆర్.వెంకటేష్, రాజు, దశరథ్, ఉపేందర్ తదితరులున్నారు.

పార్టీ కోసం కష్టపడి పనిచేయాలి : బండి సంజయ్



బండి సంజయ్‌ను సత్కరిస్తున్న చాతిరి పార్థసారధి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం : పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. బీజేపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా నియమితులైన చాతిరి పార్థసారధి సగర శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా తనతో కలిసి సైనికులుగా పని చేయాలని కోరారు. పార్థసారధి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో పనిచేస్తూ.. ముందుకెళ్తున్నామని తెలిపారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరడమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. బీజేపీ రాంనగర్ డివిజన్ అధ్యక్షులు అరుణ్‌కుమార్, సీనియర్ నాయకులు జైపాల్‌రెడ్డి, రఘు, వేణుగోపాల్ తదితరులున్నారు.

మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్

కాచిగూడ: ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ వార్డు కార్యాలయాన్ని నెహ్రూనగర్‌లో ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వార్డు స్థాయి అధికారుల ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. వార్డు కార్యాలయంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు స్వీకరించి ప్రభుత్వం ప్రకటించిన సిటిజన్ చార్టర్ ప్రకారం పరిష్కరిస్తామన్నారు. ప్రజా సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల వార్డు అధికారులు బన్సిలాల్, ఇంజినీర్ దివ్యతేజ్, టౌన్ ప్లానర్ వాణి, ఎంటమాలజిస్ట్ పి.వెంకటయ్య, సీఓ సుమతి, జె.శ్రీనివాస్, జీ.వికాస్, జానీపాషా, అశ్వక్, కేకే రాజు, బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజైనింగ్ కోర్సుల స్కాలర్‌షిప్ పరీక్ష దరఖాస్తులకు ఆహ్వానం

కాచిగూడ: 'నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్' ఆధ్వర్యంలో డిజైనింగ్ కోర్సులకు స్కాలర్‌షిప్ పరీక్షను ఈనెల 25న నగరంలోని దిల్‌సుఖ్‌నగర్, నల్లకుంట బ్రాంచీలలో నిర్వహిస్తున్నట్లు అకాడమిక్ డైరెక్టర్ కన్నెబోయిన రామయాదవ్ తెలిపారు. ఫ్యాషన్ డిజైనింగ్, ఇంటీరియర్ డిజైనింగ్, ఫోటోగ్రఫీ, గ్రాఫిక్ డిజైనింగ్ వంటి వృత్తివిద్యా డిప్లొమా, డిగ్రీ, అడ్వాన్స్ డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సులలో ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 24 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు 9849167839/9030610033 నంబర్లను సంప్రదించాలన్నారు.

'సామాన్య పౌరులను వేధించడానికే ధరణి పోర్టల్'



డాక్టర్ కోట నీలిమ

కాచిగూడ: అధికార దుర్వినియోగానికి ధరణీ పోర్టల్ ఓ ఉదాహరణ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ఆరోపించారు. 'దేశంలోనే అత్యంత చెత్త డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణీ పోర్టల్ ఒకటని ఆమె దుయ్యబట్టారు. కాచిగూడలో ఆమె కార్యాలయంలో శుక్రవారం మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ స్థానంలో పారదర్శకం, శాస్త్రీయంగా అభివృద్ధి చెందిన ప్రజలకు అనుకూలమైన పోర్టల్‌ను ఏర్పాటు చేస్తామని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ధరణి పోర్టల్ సమస్యలకు సంబంధించిన అనేక అంశాలపై మొదటి నుంచి కృషి చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను గద్దె దించి తగిన గుణపాఠం చెబుతారని ఆమె అభిప్రాయపడ్డారు.

భార్యాభర్తల బంధం తరతరాలకు ఆదర్శం



ఆచార్య కొలకలూరి ఇనాక్, రామకృష్ణ, హిప్నోపద్మాకమలాకర్, రాజశేఖర్‌రెడ్డిలు

చిక్కడపల్లి: భారతీయ సంస్కృతిలో కులమతాలతో సంబంధం లేకుండా భార్యాభర్తల బంధం పవిత్రమైనదిగా భావిస్తారని వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విశ్రాంత ఉపకులపతి ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. భార్యాభర్తల అనుబంధం తరతరాలకు ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం త్యాగరాయగానసభ ప్రధాన వేదికపై జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సప్తపదిలో తోడు నీడ జీవితంలో విజయం సాధించిన జంటలకు సత్కార సభ జరిగింది. ముఖ్య అతిథిగా ఆచార్య ఇనాక్ పాల్గొని మాట్లాడుతూ.. నేటి కాలంలో అహంతో చిన్న విషయాలకు కొట్లాడుకుని విడిపోతున్నారన్నారు. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగు కావటమే దీనికి కారణమన్నారు. కళా పోషకుడు చిల్లరాజశేఖర్‌రెడ్డి అధ్యక్షత వహించిన సభలో దక్షిణ భారత రైల్వే విశ్రాంత జనరల్ మేనేజర్ రామకృష్ణ, హిప్నోపద్మాకమలాకర్, సాయిసుప్రియా, కె.కృష్ణామాచార్య తదితరులు పాల్గొన్నారు. వెంకటరెడ్డి వందన సమర్పణ చేసిన సభకు రాఘవరెడ్డి స్వాగతం పలికారు. సప్తపది జంట పురస్కారాలు అందుకున్న వారిలో రామలింగారెడ్డి, లక్ష్మీసునీత, చందన, జీవీఎస్ రాజు, సుబ్బారెడ్డి, విజయ లక్ష్మి, అంజలిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, అర్చన గుత్తి, రాకేష్‌గుత్తి పాల్గొన్నారు.

'పట్టణ ప్రగతి'తో మారిన రూపురేఖలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంతో పట్టణాల రూపురేఖలు పూర్తిగా మారాయని స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు, వీఎస్‌టీ యూనియన్ అధ్యక్షులు వి.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వీఎస్‌టీ ఫంక్షన్‌హాల్‌లో పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రణాళికతో అభివృద్ధి, పాలనలో పారదర్శకత, పర్యావరణ పరిరక్షణ, పారిశుద్ధ్యం, స్వచ్ఛత, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమం రాష్ట్రంలోని పట్టణాలు, మున్సిపాలిటీలను ప్రగతి పథంలో నిలిపిందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికత, మంత్రి కేటీఆర్ కృషితో రాష్ట్రంలోని పట్టణాలు సరికొత్త రూపును సంతరించుకుని దేశానికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్ డివిజన్ మాజీ అధ్యక్షుడు మల్లేష్, నాయకులు నేత శ్రీనివాస్, కార్తీక్‌యాదవ్, అజయ్, నరేందర్‌గౌడ్, మల్లేష్, అతిక్ అహ్మద్ తదితరులున్నారు.

'పేరియార్ రీడర్' పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వేణుగోపాల్, డొక్క మాణిక్యవరప్రసాద్ తదితరులు

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: హైదరాబాద్ బుక్ ట్రస్ట్ ముద్రించిన 'పేరియార్ రీడర్' పుస్తకాన్ని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్-జాష్వా-పూలే-పేరియార్ లిట్రేచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రధాన వక్తగా పాల్గొన్న వీక్షణం సంపాదకులు ఎన్.వేణుగోపాల్ మాట్లాడుతూ.. పేరియార్ జీవితం బహుముఖమైందన్నారు. ఆయన రాసిన వ్యాసాలు ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చాయన్నారు. మహిళలు బానిసలుగా ఎందుకు అవుతున్నారో తదితర మహిళల సమస్యలపై రాసిన వ్యాసాలు స్ఫూర్తిదాయకమన్నారు. ద్రావిడ ఉద్యమం, హేతువాద ఉద్యమం, సోషలిజం గురించి అనేక వ్యాసాలు రాశారన్నారు. పేరియార్ భావాలు తమిళ ప్రజలపై పడిందని మూఢాచారాలను పోగొట్టడానికి పేరియార్ చేసిన ప్రచారం ఎప్పటికీ ఆమోదయోగ్యమైందన్నారు. మాజీ మంత్రి డొక్క మాణిక్య వరప్రసాద్, జర్నలిస్టు బి.విల్సన్, సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్, గడ్డం లక్ష్మణ్, గీతారామస్వామి, అమరుల కుటుంబం ప్రతినిధి ఆత్మకూరి రమణయ్య తదితరులున్నారు.

బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీనేతలు

అంబర్‌పేట: పటేల్‌నగర్ చౌరస్తా నుంచి రద్దు చేసిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్దరించాలని బీజేపీ అంబర్‌పేట డివిజన్ నేతలు ఉప్పల్ డిపో కార్యాలయం సూపరిండెంటెండ్ రాయుడుకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం పార్టీ డివిజన్ అధ్యక్షుడు నాగభూషణంచారి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బస్సుసర్వీసు సమస్యను వివరించారు. కాగా కరోనాకు ముందు పటేల్‌నగర్ చౌరస్తా నుంచి బస్సు సౌకర్యం ఉండేదని ప్రస్తుతం బస్సు సౌకర్యం లేకపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బీజేపీ నేతలు ఆనంద్‌గౌడ్, బిక్షపతి, యశ్వంత్, ఈశ్వర్, కృష్ణముదిరాజ్, వెంకటస్వామి, మనోజ్‌యాదవ్ తదితరులున్నారు.